ఆకాశవాణి  : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.03.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ రెండో విడత ఎన్నికలకు రేపు నోటిఫికేషన్ విడుదలవుతుంది. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల గడువు బీహార్ మినహా ఇతర ప్రాంతాలకు ఈరోజుతో ముగిసింది.
2. దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికలో తన ఫోన్ టాపింగ్ చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, మాజీ  మంత్రి హరీష్ రావు, అప్పటి సిద్ధిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేయాలని బిజెపి మ జీ ఎమ్.ఎల్.ఏ రఘునందన్ రావు డిజిపికి విజ్ఞప్తి చేశారు.
3. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, మల్కాజ్ గిరి లోక్ సభ స్థానంలో తనపై పోటీ చేయాలని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.
4. రానున్న ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం 27 app లను ఉపయోగించనుంది.

NOTIFICATIONS

లోక్ సభ రెండో విడత ఎన్నికలకు రేపు నోటిఫికేషన్ విడుదలవుతుంది. 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో, 88 లోక్ సభ స్థానాలకు, ఔటర్ మణిపూర్ స్థానానికి రెండో దశలో ఎన్నికలు జరుగుతాయి.  కేరళలో 20 స్థానాలు, కర్ణాటకలో 14, రాజస్థాన్ లో 13, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్రల్లో 8 చొప్పున, మధ్యప్రదేశ్ లో 7, అస్సాం, బీహార్ లల్లో 5 చొప్పున స్థానాలు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో మూడు చొప్పున, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్ లలో ఒక్కొక్క స్థానానికి రెండో దశలో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఇలా ఉండగా, మొదటి విడత లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు గడువు ఈరోజుతో ముగియగా, బీహార్ లో రేపు ముగుస్తుంది. 17 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్ సభ స్థానాలకు తొలి విడత ఎన్నికలు జరుగుతాయి. రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.

NSD

BJP-TAPPING

దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికలో తన ఫోన్ టాపింగ్ చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, మాజీ  మంత్రి హరీష్ రావు, అప్పటి సిద్ధిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేయాలని దుబ్బాక బిజెపి మాజీ ఎమ్.ఎల్.ఏ రఘునందన్ రావు డిజిపికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన డిజిపికి లేఖ రాస్తూ... అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు తన మొబైల్ ఫోన్, కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్లను టాప్ చేశారని ఆరోపించారు.

MSL

KTR

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలో తనతో పోటీ చేయాలని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు సవాల్ చేశారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ తో వున్న అనుబంధాన్ని తారక రామారావు ప్రశ్నించారు. మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజక వర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఈరోజు తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశంలో తారక రామారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేవలం బిజెపి లేదా కాంగ్రెస్ కు ఓటు వేయడం వల్ల బిజెపికి మాత్రమే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఒక పక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీలను విమర్శిస్తుండగా రేవంత్ రెడ్డి మాత్రం వారిని బడా భాయ్, అన్న, మిత్రుడు అని సంబోధిస్తున్నారని తారక రామారావు విమర్శించారు.

SHANKAR

ENCOUNTER

ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన బస్తర్ డివిజన్‌లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులతో సహా ఆరుగురు మరణించారు. బీజాపూర్ జిల్లా బాసగూడ ప్రాంతంలోని అడవుల్లో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సంయుక్త బృందం సోదాలు నిర్వహిస్తున్నట్లు మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. చీపుర్‌భట్టి సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని పోలీసులు తెలిపారు.

NSD

మహబూబ్ నగర్ స్థానిక సంస్థలు

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ అధికారులు విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. సమీకృత జిల్లా

కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రేపు జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణ పోలింగ్ కు నియమించిన జోనల్ అధికారులు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారుల పి. ఓ.లు, ఏ.పి. ఓ లకు తుది శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ పరిధిలోని 10 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ బాక్స్ లు,పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేశారు.

స్ట్రింగర్ మహబూబ్ నగర్

UG EXTENDED

CUET-UG - 2024 పరీక్షకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి ఈనెల 31 వరకు గడువును పొడిగించారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూజీసీ చైర్మన్ ఎం. జగదీష్ కుమార్ తెలిపారు. CUET (UG) - 2024 పరీక్ష విదేశాల్లోని 26 నగరాలతో సహా దేశంలో 380 నగరాల్లో నిర్వహిస్తారు.

NSD

BRS MEETING

బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖరరావు వచ్చే నెల 13వ తేదీన చేవెళ్ళ లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రకటించారు. చంద్రశేఖరరావు వచ్చే నెల 4వ తేదీన బి.ఆర్.ఎస్ తరఫున లోక్ సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. తెలంగాణా భవన్ లో ఈరోజు పార్టీ శ్రేణుల సమావేశంలో తారక రామారావు మాట్లాడుతూ... చేవెళ్ళ, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవదని జోష్యం చెప్పారు.

SHANKAR

డి.కె.అరుణ

అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణ విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన పై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

స్ట్రింగర్ మహబూబ్ నగర్

EC IT

ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల కమీషన్ 27 app లను ఉపయోగించనుంది. ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం వల్ల అభ్యర్థులు, ప్రజలు, అధికారులు, సిబ్బందికి పని సులువుగా మారుతుందని తెలిపింది. ఆన్ లైన్ సువిధా పోర్టల్ ద్వారా అభ్యర్థులు తమ నామినేషన్లు, అఫిడవిట్లు దాఖలు చేస్తున్నారు. అంతే కాకుండా సమావేశాలు, ర్యాలీలకు అవసరమైన అనుమతులకు కూడా అదే పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుంటున్నారు. అందరికీ సమానమైన అవకాశాలు, సౌకర్యాలు ఉండేందుకు ఈ పరిజ్ఞానం తోడ్పడుతుంది.

NSD

కరీంనగర్ జిల్లా

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను జిల్లా అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి,

కలెక్టర్ పమేలా సత్పతి  ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

పిటిసి కరీంనగర్

వరంగల్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని వరంగల్  జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు నియమించిన ఆయా విభాగాల నోడల్ అధికారులతో ఈరోజు జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ కోరారు.

పిటిసి వరంగల్

జనగామ

ఓటు హక్కు పొందడంతో పాటు వినియోగించుకోవడం లోనూ మనందరికీ బాధ్యత ఉంటుందని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈరోజు  జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి విద్యార్థిని విద్యార్థులకు ఓటుహక్కు - ఆవశ్యకత అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని  నిర్వహించారు.

పిటిసి జనగామ

నల్లగొండ జిల్లా.....

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నల్గొండ జిల్లాలో లైసెన్సు కలిగిన ఆయుధాలను వెంటనే డిపాజిట్  చేయాలని నల్లగొండ జిల్లా యస్పి చందనా దీప్తి ఆదేశించారు.  జిల్లా పరిధిలో

మొత్తం 136 మంది ఆయుధాలకు లైసెన్స్ లు పొందాలని, వారంతా తమ ఆయుధాలను వెంటనే సమీప పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా పోలీసు కార్యాలయంలో డిపాజిట్ చేయాలని జిల్లా యస్పి ఆదేశాలు జారీచేశారు.

పిటిసి నల్గొండ

JUMMAT-UL-VIDA

రంజాన్ పండుగకు చివరి పవిత్ర శుక్రవారం జమాత్ వుల్ విదా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఏప్రిల్ 5న ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటించింది. జమాత్ వుల్ విదా సందర్భంగా వేలాదిమంది ముస్లింలు హైదరాబాద్ లోని మక్కా మసీదుతో సహా, వివిధ ప్రాంతాల్లో, రాష్ట్రంలో అనేకచోట్ల ప్రార్ధనలు జరుపుతారు. అదే రోజు బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కూడా రావడంతో ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

TIRMIZI

TET

2024 రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీఎస్ టెట్ కి హాజరయ్యేందుకు ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని పాఠశాల విద్యా శాఖ ఈ రోజు స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి, టెట్ అర్హత అనేది ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాల టీచర్లకు ప్రమోషన్ నిమిత్తం తప్పనిసరి అని విద్యాశాఖ కమిషనర్ ఏ శ్రీదేవసేన తెలియజేశారు. టెట్ కు ఈ రోజు నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు స్కూల్ ఎడు డాట్ తెలంగాణ డాట్ gov డాట్ ఇన్ అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

PN